చిగురుమామిడి: బొమ్మనపల్లిలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్ కోడలు డాక్టర్ హర్షిణి

మానకొండూర్‌రూరల్: ముంజంపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్‌టౌన్: 23వ వార్డులో కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ సృజన-పూర్ణచందర్, నాయకులు

గులాబీ హోరు.. ప్రచారం జోరు

- జిల్లా వ్యాప్తంగా వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మానకొండూర్ రూరల్/సైదాపూర్/వీణవంక/శంకరపట్నం/చిగురుమామిడి/హుజూరాబాద్‌టౌన్/ గన్నేరువరం/గంగాధర, మే 2: జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండలం ముంజంపల్లి, గంగిపల్లి, కొండపల్కల, సదాశివపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మల్లయ్యచారి, సంపత్, శ్రీనివాస్, కముటం సంపత్, నామాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, సైదాపూర్ మండలం వెన్నంపల్లి, ఎక్లాస్‌పూర్‌లో ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల

సైదాపూర్: వెన్నంపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచులు అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, చిక్కుల సంపత్, నాయకులు చిరంజీవి, వెంకటరెడ్డి, సంపత్, స్వామి, వీణవంక మండలం చల్లూరులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, మాజీ సర్పంచులు పొదిల జ్యోతి-రమేశ్, జక్కు నారాయణ, ఎంపీటీసీ ఎలవేన సవిత-మల్లయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి, నాయకులు కుమారస్వామి, దండి తిరుపతి, ఫసియొద్దీన్, సంపత్‌యాదవ్, ఎల్కపెల్లి రమేశ్, గడ్డం నారాయణ, తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్, మాజీ సర్పంచులు గోపు విజయ్‌కుమార్‌రెడ్డి, కాటం వెంకటరమణారెడ్డి, చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో బోయినపల్లి వినోద్ కుమార్ కోడలు డాక్టర్ హర్షిణి, ఎంపీపీ కొత్త వినీత-శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు కత్తుల రమేశ్, పెండ్యాల సదానందం, దరిపల్లి సంపత్, కొంకట వెంకటస్వామి, తోట శ్రీనివాస్, కత్తుల ప్రశాంత్, తాళ్ల ప్రమీల, పెండ్యాల శారద, చట్ల సరవ్వ, గంట సారయ్య, హుజూరాబాద్ పట్టణంలో కౌన్సిలర్లు మొలుగు సృజన-పూర్ణచందర్, తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గంగాధర మండలంలోని సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు మహేశుని ఈశ్వరయ్య, శ్రీధర్, తిరుపతి, జలంధర్‌రెడ్డి, మోదుగు నల్లగొండయ్య, దుబ్బాసి రఘు, గన్నేరువరం మండలంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, నాయకులు వెంకన్న, సుధాకర్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, తిరుపతి రెడ్డి, ప్రశాంత్, వెంకటమల్లు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: గద్దపాకలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

గంగాధర: వెంకటాయపల్లిలో..

గన్నేరువరం: మండల కేంద్రంలో..

అభివృద్ధి కావాలో... విధ్వంసం కావాలో ఆలోచించండి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్
- నగరంతో పాటు మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల్లో ప్రచారం

కరీంనగర్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, మే 2: కరీంనగర్‌లో అభివృద్ధి కావాలో.. విధ్వంసం కావాలో ప్రజలు ఆలోచించుకొని ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని మల్టీపర్పస్ స్కూల్ మైదానంలో గురువారం ఉదయం ఆయన మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఎంపీ బండి సంజయ్ ఎప్పుడూ అభివృద్ధి గురించి ఆలోచించలేదన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు అనేక మార్లు కరీంనగర్ అభివృద్ధితో పాటు రాష్ట్రం కోసం ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిసినట్లు గుర్తు చేశారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, నగరంలోని మల్టీపర్పస్ స్కూల్ మైదానాన్ని సుందరమైన పార్కుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కేసీఆర్ హయాంలో నగరం ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు వాల రమణారావు, కంసాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మహేశ్, మురళి, దూలం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

'బండి' గుడి తేలే.. బడి తేలే..

తిమ్మాపూర్/మానకొండూర్ రూరల్, మే 2: ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు గుడి తేలేదు, బడి తేలేదని.. ఆయనకు ఎందుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ప్రశ్నించారు.? మత రాజకీయాలతో పబ్బం గడుపుతూ, దేవుడి పేరుతో ఓట్ల బిచ్చం అడుక్కోవడం తప్పా ఆయనకు ఏమీ తెలియదంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. మానకొండూర్ మండలం లలితాపూర్, పచ్చనూర్, తిమ్మాపూర్ మండలం పొరండ్ల, మన్నెంపల్లి గ్రామాల్లో గురువారం ఆయన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని.. అబద్ధపు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి వైఫల్యం చెందారని, ప్రజలు ఆ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. తెలంగాణ తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని, ప్రజలు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొట్లాడైనా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెస్తానని చెప్పారు. మానకొండూర్‌లో జడ్పీటీసీ శేఖర్ గౌడ్, స్థానిక నాయకులు, తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాపుల రమేశ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏకానందం, పొన్నం అనిల్ గౌడ్, స్వామి రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎలుక ఆంజనేయులు, జాప శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మన్నెంపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న వినోద్ కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఎండకు కమాన్ కింది భాగంలో సేదతీరుతున్న దూడ

ఎండ తీవ్రతకు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిన కమాన్

కమాన్ నీడన మూగజీవి

భానుడు ఉగ్ర రూపం దాల్చడంతో బయటకు వెళ్లాలంటేనే బెంబేలెత్తాల్సి వస్తున్నది. గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరడంతో మూగజీవాలు సైతం తట్టుకోలేక ఉదయం 10 గంటల తర్వాత నీడను ఆశ్రయిస్తున్నాయి. అందుబాటులో ఏది ఉంటే దాని కిందకి వెళ్తూ సాయంత్రం వరకు అక్కడే సేద తీరుతున్నాయి. ఈ క్రమంలో ఓ దూడ కరీంనగర్‌లోని కమాన్ కింద ఖాళీగా ఉన్న ప్రదేశంలో చేరి ఎండ వేడి నుంచి రక్షణ పొందుతున్నది.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కరీంనగర్

పీడీకి సత్కారం

హుజూరాబాద్‌టౌన్, మే 2: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పీడీ రాజిరెడ్డిని గురువారం ఎదులాపురం వాకర్స్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో వాకర్లు శ్రీనివాస్, శంకర్, ప్రతాప రమేశ్, ప్రభాకర్‌రెడ్డి, రాజు, రమేశ్, రవీందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సారంగపాణి, షరీఫ్, శ్రీనివాస్, మునిరొద్దీన్, శ్రీధర్, సంతోష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు

హుజూరాబాద్ రూరల్, మే 2: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ప్రజలు మోస పోవద్దని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు సూచించారు. మండలంలోని పెద్దపాపయ్యపల్లి, కందుగుల, కనుకులగిద్ద, జూపాక గ్రామాల్లో గురువారం ఆయన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, వినోద్‌కుమార్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ బక్కారెడ్డి, నాయకులు ఐలయ్య, రవీందర్‌రావు, బెల్లి రాజయ్య, సతీశ్, రఘుపతి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు

విజయవంతం చేయాలి

గంగాధర, మే 2: మండలంలోని గర్శకుర్తి, తాడిజెర్రి, ఉప్పరమల్యాల గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు తెలిపారు. మండలంలోని గర్శకుర్తిలో గురువారం వారు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు తిరుపతి, శ్రీనివాసరావు, ఈశ్వరయ్య, రమేశ్, సురేందర్, అనిల్, కే శ్రీనివాస్, లాల్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-AII

NAME CHANGE

★Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Muthyala Sree Saketh reddy S/o. Muthyala Sripal Reddy.
NTK-311298

CHANGE OF NAME

★I, ADUMYAKALA NITHIN S/o. ADUMYAKALA LAXMIRAJAM, R/o. 3-63, FAZIL NAGAR, VEMULAWADA, RAJANNA SIRCILLA, TS. Changed My Name As ADUMYAKALA NITHIN YADAV S/o. ADUMYAKALA LAXMAN
NT-334252

★I, KOREPU MANJULA W/o. KOREPU SRIDHAR, R/o. 2-17, HANUMANJIPET, V/o. VEMULAWADA RURAL, RAJANNA SIRICILLA, TS. Changed My Minor Daughter Name' From KOREPU SMARANI to KOREPU MANISHA
NT-334252

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టరేట్, మే 2: లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కేంద్ర డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఎన్నికల ఏర్పాట్లు, తదితర అంశాలపై గురువారం ఆయన ఢిల్లీలోని ఈసీఐ కార్యాలయం నుంచి ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కేంద్ర డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేలా చూడాలన్నారు. యువత ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ, హోంఓటింగ్, పోస్టల్ బ్యాలెట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు రాకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ పరిశీలకుడు మనీష్ చౌదరి మాట్లాడుతూ, పోలింగ్‌కు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామానుజా చార్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తానా తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్

విద్యానగర్, మే 2: తానా తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా స్థానిక వాసు దేవ దవాఖాన అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఎన్నికపై డాక్టర్ ఎడవల్లి విజయేందర్‌రెడ్డి, డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ బీఎన్ రావు, డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ రమణా చారి, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ ఆర్ శశికాంత్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వినయ్, డాక్టర్ వసంతరావు, డాక్టర్ బంగారు స్వామి, డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, డాక్టర్ కే రాజేశ్వర్, డాక్టర్ సాయి మేఘన, అలయన్స్ క్లబ్ సభ్యులు కోల అన్నారెడ్డి, కుమారస్వామి, చెరిమల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, గాలిపెల్లి నాగేశ్వర్, చీకోటి శ్రీనివాస్ గాంధీ, చిరంజీవి, మధుసూదన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

గంగాధర, మే 2: వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సూపరింటెండింగ్ ఇంజినీర్ గంగాధర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఉప్పరమల్యాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం గంగాధర విద్యుత్ సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఈలు సత్యనారాణ, తిరుపతి, ఏఈ తిరుపతి, సవాయినాయక్, సబ్ ఇంజినీర్ అనిల్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

విద్యానగర్, మే 2: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో హజ్ యాత్రికులకు గురువారం వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఓరల్ పోలియో మెన్ ఎంజాయ్ సైమన్ ఎమినో డెఫిషియన్సీ వైరస్ వ్యాక్సిన్ ఇచ్చారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డాక్టర్ నవీన, డాక్టర్ సాజిద, డాక్టర్ జువేరియా పాల్గొన్నారు.

'పొన్నం'పై ఆరోపణలు అవాస్తవం

రాంనగర్, మే 2: తనతో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బీజేపీ నాయకురాలు రాణి రుద్రమ దేవి చేసిన ఆరోపణలు అవాస్తవమని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోహిత్‌రావు పేర్కొన్నారు. నగరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీ టికెట్ కోసం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తనతో పది కోట్లు ఖర్చు పెట్టించి మోసం చేశాడని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నిరాధార ఆరోపణలు చేసిన రాణి రుద్రమ దేవి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నరేందర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదనపు బీయూల ఏర్పాటుకు చర్యలు

కలెక్టరేట్, మే 2: కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం కలెక్టర్ ఆధ్వర్యంలో అదనపు బీయూల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో కే మహేశ్వర్, కాంగ్రెస్ నాయకుడు మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం, టీడీపీ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో వీడ్కోలు సంబురాలు

తిమ్మాపూర్, మే 2: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్, ఈఈఈ విభాగాల ఆధ్వర్యంలో చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెచ్ వోడీలు శ్రీరామచంద్, ఓదెలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ రూరల్, మే 2: కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్‌లోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎంబీఏ విద్యార్థులకు కీర్తన ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 31 మంది ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, ఏవోఎస్ రాధాకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సంతోషి, రజిత, మహ్మద్ ఇలియాజ్‌అలీ, మహ్మద్ అజారుద్దీన్, సుప్రియ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

భూమి ఆక్రమించేందుకు యత్నించిన వ్యక్తి అరెస్టు

చొప్పదండి, మే 2: మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో నకిలీ డాక్యుమెంట్లతో భూమిని కబ్జా చేయాలని చూసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్రాచారీ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రుక్మాపూర్‌లో సర్వే నంబర్ 15/a లో 35 గుంటల భూమిని లంక రాజయ్య కుమారుల వద్ద అదే గ్రామానికి చెందిన ముద్దసాని రంగయ్య, వంగ నరేశ్, చొప్పదండికి చెందిన గుర్రం రాజేంద్రారెడ్డి, గుర్రం ఇంద్రసేనారెడ్డి 2017లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా, సదరు భూమి తనదేనని ముద్దసాని రాజయ్య అనే వ్యక్తి కోర్టులో కేసు వేయడంతో లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. అనంతరం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని కొమురయ్యతో పాటు అతని స్నేహితుడు లంక శేఖర్ అట్టి భూమిని కాజేయాలనే దురుద్దేశంతో 2013లో ముద్దసాని రాజయ్య వద్ద కొనుగోలు చేసినట్లు సాదాబైనామా పత్రాలు సృష్టించి బెదిరింపులకు గురి చేశారు. ముద్దసాని రంగయ్య ఫిర్యాదు మేరకు ముద్దసాని కొమురయ్య, లంక శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ముద్దసాని కొమురయ్యను గురువారం అరెస్టు చేసి రిమాండుకు తరలించామని, శేఖర్ ప్రస్తుతం ఓ కేసులో జైలులో ఉన్నట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మానకొండూర్ రూరల్, మే 2: మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన పారిపెల్లి సంపత్ రెడ్డి (43) చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంపత్‌రెడ్డికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు రమాదేవి ఇటీవల అదే గ్రామానికి చెందిన మ్యాకల హరీశ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కాగా, రమాదేవి, హరీశ్‌లు సంపత్‌రెడ్డికి ఫోన్ చేసి కట్నంతో పాటు భూమిలో వాటా కావాలని వేధించడంతో పది రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంపత్‌రెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు.

రేపు విద్యార్థులతో సదస్సు

హుజూరాబాద్‌టౌన్, మే 2: హుజూరాబాద్ శివారులోని మైనార్టీ గురుకుల కళాశాలలో మండలంలో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులతో ఈనెల 4న కలెక్టర్ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్ జనార్దన్‌రావు, జమ్మికుంట ఎంఈవో విడపు శ్రీనివాస్, ఇతర అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

వడదెబ్బతో హమాలీ మృతి

శంకరపట్నం, మే 2: మండలంలోని లింగాపూర్ గ్రామంలో గజ్జెల సంజీవ్ (48) వడదెబ్బతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన సంజీవ్ 30 ఏండ్ల క్రితం లింగాపూర్‌కు వచ్చి స్థిరపడ్డాడు. హమాలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం సాయంత్రం హమాలీ పనులు చేస్తుండగా వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపీ వద్ద చికిత్స అందించారు. కాగా, బుదవారం రాత్రి మృతి చెందాడు. సంజీవ్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు.

గులాబీ జెండా ఎగురవేస్తాం

హుజూరాబాద్ రూరల్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ యూత్ హుజూరాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జి తొగరు శివకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు జమ్మికుంటలో జరిగే కేసీఆర్ రోడ్ షోను అడ్డుకున్నప్పటికీ, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ వినోద్‌కుమార్ గెలుపునకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఎల్వోసీ అందజేత

శంకరపట్నం, మే 2: మెట్‌పల్లి గ్రామానికి చెందిన ఉడుత హరీశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని